నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
11 డిసెంబర్ 2024
పేజీలు 8

**ద్రవ్య విధానం**

నగదు నిల్వల నిష్పత్తిని 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తీసుకుంది. తాజా ద్రవ్య విధాన రేట్లు.. రెపోరేటు- 6.50%, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు- 6.75%, బ్యాంక్ రేటు- 6.75%, రివర్స్ రెపోరేటు- 3.35%. రిజర్వ్ రేషియోలు.. సీఆర్ఆర్- 4%, ఎస్ఎల్ఆర్- 18%

# 1946లో ఏర్పడిన ములాజిం యూనియన్ దేనికి సంబంధించింది?

## తెలంగాణ ఉద్యమం-రాష్ట్ర ఆవిర్భావం

**టీజీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం**

**1. కింది స్టేట్‌మెంట్లలో సరైనది గుర్తించండి?**
ఎ. ప్రొ. జయశంకర్ సార్ 1952 నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొని ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అనే నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశాడు
బి. ప్రొ. జయశంకర్ వరంగల్‌లోని సీకేఎం కాలేజీలో లెక్చరర్‌గా, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా, వైస్ చాన్స్‌లర్‌గా పని చేశారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**2. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) అరుణోదయ కల్చరల్ అసోసియేషన్‌ను విమలక్క స్థాపించారు
2) ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఫర్ ఉమెన్‌ను వీ సంధ్య స్థాపించారు
3) భువనగిరి జనసభలో బెల్లి లలిత క్రియాశీల పాత్ర పోషించింది
4) తెలంగాణ ఐక్యవేదికను 1996లో ప్రొ. కోదండరాం, ప్రొ. హరగోపాల్ ఏర్పాటు చేశారు

**3. పత్రికలు, సంపాదకులను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. రయ్యత్ | 1. షోయబుల్లా ఖాన్ |
| బి. ఇమ్రోజ్ | 2. మద్దూరు చంద్రశేఖర రావు |
| సి. విశాలాంధ్ర | 3. మహ్మద్ రసూల్ |
| డి. భాగ్యనగర్ | 4. మందుముల నర్సింగ రావు |
| | 5. భాగ్యరెడ్డి వర్మ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-1, సి-2, డి-5
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-3, బి-1, సి-4, డి-5

**4. తెలంగాణలోని 88 నియోజకవర్గాలను కవర్ చేస్తూ 2012లో తెలంగాణ పోరు యాత్రను చేపట్టినవారు?**
1) బెల్లయ్య నాయక్
2) జీ కిషన్ రెడ్డి
3) కే చంద్రశేఖర రావు 4) గద్దర్

**5. కింది సంఘటనలను కాలానుగుణంగా వరుసక్రమాన్ని గుర్తించండి?**
ఎ. 8 సూత్రాల పథకం
బి. 6 సూత్రాల పథకం
సి. 5 సూత్రాల పథకం
1) సి, బి, డి 2) బి, సి, ఎ
3) ఎ, సి, బి 4) ఎ, బి, సి

**6. కింది స్టేట్‌మెంట్లలో సరైనదాన్ని గుర్తించండి?**
ఎ. ఆరు సూత్రాల పథకాన్ని 32వ రాజ్యాంగ సవరణ (1973) ద్వారా ఆమోదించారు
బి. ఆరు సూత్రాల పథకాన్ని అమలుపరిచే లక్ష్యంతో 1975, అక్టోబర్ 18న జీవో ఎంఎస్ నంబర్ 674గా రాష్ట్రపతి ఉత్తర్వు జారీ అయ్యింది
సి. రాష్ట్రపతి ఉత్తర్వును అమలు చేసే లక్ష్యంతో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1975, నవంబర్ 1న జీవో ఎంఎస్ నంబర్ 729ను జారీ చేశారు
1) ఎ 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**7. కేరళ, గోవా, పంజాబ్ వంటి చిన్న రాష్ట్రాలు అభివృద్ధి చెందిన నేపథ్యాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో మరిన్ని చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో 1993లో ఏర్పాటైన తెలంగాణ ప్రజా సంఘం?**
1) తెలంగాణ లిబరేషన్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్
2) తెలంగాణ ముక్తి మోర్చా
3) తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్
4) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్

**8. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన సదస్సులను కాలునుగుణంగా వరుస క్రమంలో అమర్చండి?**
ఎ. భువనగిరి సభ
బి. నిజామాబాద్ సభ
సి. వరంగల్ సభ
1) ఎ, బి, సి 2) సి, బి, ఎ
3) బి, సి, ఎ 4) సి, ఎ, బి

**9. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ ప్రజా పార్టీ- గాదె ఇన్నయ్య
2) జై తెలంగాణ పార్టీ- ఇంద్రారెడ్డి
3) తెలంగాణ ప్రగతి వేదిక- రాపోలు ఆనంద భాస్కర్
4) తెలంగాణ స్టడీస్ ఫోరం- ప్రొ. హరగోపాల్

**10. కింది స్టేట్‌మెంట్లలో సరైనది గుర్తించండి?**
ఎ. ప్రొ. జయశంకర్ సలహాపై తెలంగాణ ప్రవాస భారతీయులు 1999లో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరాన్ని ఏర్పాటు చేశారు
బి. గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ ప్రవాస భారతీయులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేసే లక్ష్యంతో 2007లో గల్ఫ్ తెలంగాణ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**11. 'ఒక ఓటు రెండు రాష్ట్రాలు' తీర్మానం ఎవరికి సంబంధించింది?**
1) టీఆర్ఎస్, 2005 వరంగల్ సభ
2) బీజేపీ, 1997 కాకినాడ సభ
3) టీడీపీ, 2002, కర్నూలు సభ
4) కాంగ్రెస్, 2004, కరీంనగర్ సభ

**12. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా బీజేపీ ప్రభుత్వం 2000లో ఛత్తీస్‌గఢ్, ఉత్తరాంచల్, జార్ఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేసింది?**
1) 82 2) 83 3) 84 4) 85

**13. తెలంగాణలో విద్యావంతులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రొ. కోదండరాం అధ్యక్షతన తెలంగాణ విద్యావంతుల వేదికను ఏర్పాటు చేసిన సంవత్సరం?**
1) 2004 2) 2005
3) 2006 4) 2007

**14. భారత హిస్టరీ కాంగ్రెస్, ఆంధ్ర హిస్టరీ కాంగ్రెస్ మాదిరిగా తెలంగాణ చరిత్రకు సంబంధించి ప్రొ. జీ వెంకటరాజం అధ్యక్షతన తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం?**
1) 2006 2) 2007
3) 2008 4) 2009

**15. 2001లో ఏర్పాటైన తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు?**
1) స్వామిగౌడ్ 2) సీ విఠల్
3) శ్రీనివాస్ గౌడ్ 4) దేవీప్రసాద్

**16. కింది స్టేట్‌మెంట్లలో సరైనది?**
ఎ. టీఎన్‌జీవోస్ యూనియన్ 1946లో హైదరాబాద్ సంస్థానంలో ములాజిం యూనియన్ పేరుతో ఏర్పాటైంది
బి. ములాజిం యూనియన్ పేరును 1967లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌గా మార్చారు
1) ఎ 2) బి 3) ఏదీకాదు 4) ఎ, బి

**17. 2009 ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని చేర్చని రాజకీయ పార్టీ?**
1) టీడీపీ 2) కాంగ్రెస్
3) సీపీఐ 4) సీపీఐ (ఎం)

**18. లోక్‌సభలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లును ప్రవేశ పెట్టిన సందర్భంలో లోక్‌సభలో పెప్పర్ స్ప్రేతో దాడికి పాల్పడినవారు?**
1) నరమల్లి శివప్రసాద్ (టీడీపీ)
2) సబ్బం హరి (కాంగ్రెస్)
3) మోదుగుల వేణుగోపాల్ రెడ్డి (టీడీపీ)
4) లగడపాటి రాజగోపాల్ (కాంగ్రెస్)

**19. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్- కేశవరావు జాదవ్
2) జాతర (నవల)- బోయ జంగయ్య
3) తెలంగాణ కళా సమితి- బెల్లి లలిత
4) బుర్రకథ- మిద్దె రాములు

**20. ఈజిప్ట్‌లో జరిగిన తెహ్రీక్ చౌక్ ఉద్యమం మలిదశ తెలంగాణ ఉద్యమంలో దేనికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది?**
1) మిలియన్ మార్చ్
2) సకల జనుల సమ్మె
3) సడక్ బంద్
4) విద్యార్థి సింహగర్జన

**21. 2009, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని ప్రకటించింది ఎవరు?**



1) సోనియా గాంధీ 2) ఏకే ఆంటోని
3) సీ వేణుగోపాల్ 4) పీ చిదంబరం

**22. 610 జీవో అమలుపరచకపోవడంపై విచారణ జరిపేందుకు గిర్‌గ్లానీ కమిషన్‌ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి?**
1) ఎన్‌టీ రామారావు
2) కోట్ల విజయభాస్కర రెడ్డి
3) నారా చంద్రబాబు నాయుడు
4) వైఎస్ రాజశేఖర రెడ్డి

**23. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) నిజాం రాజ్య అండమాన్- మన్ననూరు జైలు
2) గోల్కొండ కవుల సంచిక- సురవరం ప్రతాప రెడ్డి
3) ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితి- కొండా లక్ష్మణ్ బాపూజీ
4) లంబాడ హక్కుల పోరాట సమితి- రాములు నాయక్

**24. 2009లో తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన సుప్రీంకోర్టు తీర్పు ఏ అంశానికి సంబంధించింది?**
1) 610 జీవో రద్దు
2) స్థానికత కాలాన్ని 4 సంవత్సరాలకు తగ్గించడం
3) పోలీస్ నియామకాల్లో హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడం
4) తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో సీమాంధ్ర విద్యార్థులకు ప్రవేశం కల్పించడం

**25. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటనకు నిరసనగా విద్యార్థులు నిర్వహించిన సభ?**
1) విద్యార్థి నిరసన గర్జన (నిజాం కాలేజీ)
2) విద్యార్థి సింహగర్జన (ఉస్మానియా యూనివర్సిటీ)
3) పొలికేక సభ (కాకతీయ యూనివర్సిటీ)
4) విద్యార్థి మహాసభ (శాతవాహన యూనివర్సిటీ)

**26. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మబలిదానాలకు పాల్పడిన అమరులకు సంబంధించిన సరికానిది?**
1) శ్రీకాంతాచారి- 2009, డిసెంబర్ 3
2) వేణుగోపాల్ రెడ్డి- 2010, జనవరి 19
3) యాదయ్య- 2010, ఫిబ్రవరి 21
4) యాదిరెడ్డి- 2011, డిసెంబర్ 3

**27. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వెంటనే ప్రకటించాలనే డిమాండ్‌తో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ఉద్దేశంతో తెలంగాణ రాజకీయ ప్రజా సంఘాల ఐక్యకార్యాచరణ సమితి (జేఏసీ) మొదటిసారి తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన తేదీ?**
1) 2009, డిసెంబర్ 23
2) 2009, డిసెంబర్ 30
3) 2009, డిసెంబర్ 31
4) 2010, జనవరి 3

**28. ఏ కేసు విషయంలో కేసీఆర్, ఆలె నరేంద్ర మధ్య వివాదం నెలకొని చివరికి టీఆర్ఎస్ నుంచి ఆలె నరేంద్ర బహిష్కరణకు గురయ్యారు?**
1) మల్హోత్రా కేసు 2) కఠారి కేసు
3) మాణిక్‌రాం కేసు 4) మంజునాథ్ కేసు

**29. తెలంగాణ లిబరేషన్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటైన సంవత్సరం?**
1) 1992 2) 1994
3) 1996 4) 1998

**30. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ ప్రజాసమితిలో మహిళా నాయకురాలు- టీ సదాలక్ష్మి
2) ప్రజల మనిషి (నవల)- కాళోజీ నారాయణ రావు
3) జనపదం (నవల)- దాశరథి రంగాచార్య
4) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ భవనం వద్ద ఆత్మాహుతి చేసుకున్న యువకుడు- యాదిరెడ్డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-4, | 3-2, | 4-2, |
| 5-3, | 6-4, | 7-2, | 8-3, |
| 9-4, | 10-3, | 11-2, | 12-3, |
| 13-1, | 14-3, | 15-2, | 16-4, |
| 17-4, | 18-4, | 19-4, | 20-1, |
| 21-4, | 22-3, | 23-4, | 24-3, |
| 25-3, | 26-4, | 27-2, | 28-2, |
| 29-1, | 30-2. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీపరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
తెలంగాణ గ్రూప్-1
అధికారుల సంఘం
9849186827



**కొలువులు...**

**భారత రక్షణ శాఖ పరిధిలోని ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

**మొత్తం ఖాళీలు:** 140
**పోస్టులు:** అసిస్టెంట్ కమాండెంట్
**విభాగాలు:** జనరల్ డ్యూటీ, టెక్నికల్ (మెకానికల్/ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్)
**అర్హతలు:** జనరల్ డ్యూటీ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణత. ఇంటర్ లేదా డిగ్రీ స్థాయిలో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులుగా చదివి ఉండాలి.
- టెక్నికల్ పోస్టులకు బీఈ/బీటెక్‌లో నేవల్ ఆర్కిటెక్చర్, మెకానికల్ లేదా మెరైన్ లేదా మెకట్రానిక్స్ లేదా తత్సమానమైన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. దీనితోపాటు ఇంటర్/డిగ్రీ స్థాయిలో మ్యాథ్స్ ఫిజిక్స్ చదివి ఉండాలి.

**ఎంపిక:** కోస్ట్‌గార్డ్ కామన్ అడ్మిషన్ టెస్ట్, పీఎస్‌బీ, ఫైనల్ సెలక్షన్ బోర్డ్, మెడికల్ టెస్ట్‌ల ద్వారా చేస్తారు. దీనిలో ఇంగ్లిష్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్, మ్యాథమెటికల్ ఆప్టిట్యూడ్, జనరల్ నాలెడ్జ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.



**ముఖ్యతేదీలు**
**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** డిసెంబర్ 24
**వెబ్‌సైట్:** https://joinindiancoastguard.cdac.in